

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శుక్రవారం,25 ఏప్రిల్ 2025

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా




## రెవెన్యూ అధికారుల సమావేశం ఫలవంతం కావాలి ..

**-ఆర్‌వో సమావేశం నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలి -జిల్లా కలెక్టర్ ప్రశాంతి**



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** నీటి తీరువా పన్నుల వసూళ్లలో ఇరిగేషన్ కాలువ కింద ఒక పంట, రెండు పంటల సాగు విస్తీర్ణం అనుసరించి ఉండాలని, గతంలో నిర్ధారణ చేసిన విస్తీర్ణం అనుసరించి లక్ష్యాలు నిర్ధారించడం జరిగిందని, వాటికి కట్టుబడి ఉండాలని జిల్లా కలెక్టర్ పిప్రశాంతి స్పష్టం చేశారు. గురువారం ఉదయం క్షేత్ర స్థాయి రెవెన్యూ అధికారులు సమావేశం జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు , డిఆర్వోటి సీతారామ మూర్తి లతో కలిసి కలెక్టరు రెవెన్యూ అంశాలు,పీజీఆర్ఎస్,రీసర్వేలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, మండల వారీగా వాటర్ యూజర్స్ అసోసియేషన్ వివరాలు ప్రచురించాలన్నారు. ఇందుకు సంబంధించి రెవెన్యూ అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి స్థాయిలో నీటి తీరువా పన్నుల వసూళ్ల పై వ్యక్తిగత పర్యవేక్షణ చెయ్యడం జరుగుతున్నట్లు తెలిపారు. నీటి తీరువా పన్నుల వసూళ్లపై వ్యక్తిగత పర్యవేక్షణ చెయ్యడం తప్పనిసరి అని కలెక్టర్ స్పష్టం చేశారు.జిల్లాలో2,80,000ఎకరాల ఆయకట్టు పరిధిలో సాగువిస్తీర్ణంఉన్నట్లువాటికి సంబంధించి రూ.2,84,51,378 మేరపన్నులువసూలు చెయ్యాల్సిఉందన్నారు.వాటిలో రూ.2,00,11,361 (42.16%) మాత్రమే లక్ష్యాలను సాధించడం జరిగిందన్నారు. రాజమండ్రి డివిజన్ 40.57%, కొవ్వూరు డివిజన్ 43.75% మేర లక్షలు సాధించినట్లు తెలిపారు.మార్గదర్శకాల మేరకు జనవరి నెలాఖరారు నాటికి లక్ష్యాలను సాధించాల్సి ఉందన్నారు. ఆయకట్టు పరిధిలో సాగు విస్తీర్ణం నిర్ధారణ హెచ్చు తగ్గులను రెవెన్యూ, ఇరిగేషన్, వ్యవసాయ శాఖలుఆధ్వర్యంలో నిర్ధారణ చేయాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వస్తున్న అర్జీలను త్వరితగతిన పరిష్కరించే ప్రయత్నం చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. సగటున పిజిఆర్ఎస్ కు వొస్తున్న తొలి అయిదు అంశాలలో భూముల కొలతల్లో వత్యాసాలు (తేడాలు), ఎల్‌పిఎమ్‌కు చెందిన విభజన కోసం అర్జీలు , దిద్దుబాట్లు ,మ్యుటేషన్, సరిహద్దు కొలతలుకు చెందినవి రావడం జరుగుతోందని పేర్కొన్నారు.రీ ఓపెన్ అవుతున్న వాటిలో కొలతల్లో వత్యాసాలు (తేడాలు) , మ్యుటేషన్ ,ఆర్‌వోఆర్ దిద్దుబాట్లు , పౌర సేవలు వొస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రతినెలానిర్వహిస్తున్నరివ్యూ రెవిన్యూ అధికారుల సమావేశం వచ్చామా వెళ్ళామా అనే రీతిలో

- తరువాయి 2లో..

## కూటమి ప్రభుత్వంతోనే సొంతింటి కలనెరవేరుతుంది

**-మండలంలో రూ.కోటి 33 లక్షలతో తాగునీటి,కోట్ల రూపాయలు నిధులతో ఇరిగేషన్ పనులకు భూమి పూజ ఎమ్మెల్యే శిరీషదేవి**



**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వంతోనే పేదవాడికి సొంతింటి కల నెరవేరుతుందని రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి అన్నారు.గురువారం మండలంలోని మారేడుపాక పంచాయతీ ఉర్లాకలపాడు గ్రామంలో హౌసింగ్ లబ్ధిదారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా శిరీషదేవి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన కేవలం 10 నెలల కాలంలోనే గ్రామ, పంచాయతీ, మండల స్థాయిలో ప్రజలకు ఉపయోగపడే అనేక రకాల సంక్షేమ అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. మండలంలో మంచినీటి లేని గ్రామాలు గుర్తించి జేజేఎం ద్వారా రూ కోటి 33 లక్షల వ్యయంతో మంచినీటి ట్యాంకులు, పైప్ లైన్లు ఏర్పాటు చేయడం జరుగుతుంది అన్నారు. అలానే గత ప్రభుత్వ నిర్లక్షంతో మండలంలో

- తరువాయి 2లో..

## తాడిమల్లలో విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి

- నిడదవోలు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి స్వయంగా పరామర్శించిన మంత్రి కందుల దుర్గేష్
- బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ
- విద్యుత్ శాఖ ద్వారా పరిహారం ఇప్పించేందుకు కృషి చేస్తానని వెల్లడి



**నిడదవోలు,మేజర్‌న్యూస్ :** నిడదవోలు నియోజకవర్గం తాడిమల్ల శివారులో కొబ్బరికాయలు కోస్తూ కరెంట్ షాక్‌తో మృతి చెందిన కోలా ధనరాజు (22) ను మంత్రి కందుల దుర్గేష్ పరామర్శించారు. వివరాల్లోకి వెళ్తే గురువారం మధ్యాహ్నం దినచర్యలో భాగంగా కోలా ధనరాజు యధావిధిగా కొబ్బరితోటకు వెళ్లారు. కొబ్బరికాయలు తీస్తూ కొబ్బరి ఆకు త్రీఫేస్ వైర్ మీద పడటంతో షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలిసిన వెంటనే మంత్రి కందుల దుర్గేష్ నిడదవోలు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని

- తరువాయి 2లో..

## రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించాలి

**- వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ మహేష్ కుమార్**





అమలాపురం, మేజర్ న్యూస్ : ప్రస్తుత రబీ సీజన్లో రైతాంగం ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధరలు కల్పించాలని వ్యవసాయ పౌరసరఫరాల అధికారులకు జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ సూచించారు.గురువారం స్థానిక కలెక్టరేట్ నందు వ్యవసాయ, సివిల్ సప్లయిస్ అధికారులను మిల్లర్లు, మార్కెటింగ్ తూనికలు కొలతలు జిల్లా సహకార సంస్థ విభాగాల అధికారులతో సమావేశం నిర్వహించి ధాన్యం సేకరణ కొనుగోలు అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ ధాన్యం సేకరణకు సంబంధించి ధాన్యం తేమ శాతం 17 శాతం వున్న రైతుల నుంచి ఏ గ్రేడ్ ధాన్యాన్ని క్వింటాలు రూ.2,320లకు, 75 కేజీలు రూ.1,740లకు కొనుగోలు చేయాలని, కామన్ వెరైటీ క్వింటాలు రూ.2,300లకు, 75 కేజీలు రూ 1,725 లకు కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ మిల్లర్లను ఆదేశించారు. ప్రస్తుత రబీ సీజన్లో 1,64,854 ఎకరాలలో సాగు విస్తీర్ణం నుండి దిగుబడి సుమారుగా 5,86,616 మెట్రిక్ టన్నులు ఉందని అయితే ప్రభుత్వం మొదటి దశలో 34 శాతం అనగా 2 లక్షల మెట్రిక్ టన్నులనే కొనుగోలుకు లక్ష్యంగా నిర్దేశించిందని, రాష్ట్ర స్థాయిలో మంత్రులు సంప్రదింపులు జరిపి లక్ష్యాలను పెంచడానికి చర్యలు గైకొనడం జరుగుతుందన్నారు. రైతాంగం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, బహిరంగ మార్కెట్లో కూడా కనీస గిట్టుబాటు ధరలు కల్పిస్తూ రైతులను అన్ని విధాలుగా ఆదుకోవడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. రైతాంగం కూడా ధాన్యం నిధులు కొనుగోలు చేసిన వెంటనే రైతులు ఖాతాకు జమ కావడంతో ప్రభుత్వపరంగా అమ్ముకోవడంపై రైతులు మక్కువ చూపుతున్నారన్న విషయాన్నిమిల్లర్లుకూడా తెలుపుతున్నాం న్నారు. రైతు సంక్షేమమే పరమావధిగా రాష్ట్ర ప్రభుత్వం రైతులను అన్ని విధాలుగా ఆదు కోవడం జరుగుతుందన్నారు. రైతులు పండించిన పంటకు కనీస మద్దతు ధరదక్కేలా రైతు సేవా కేంద్ర ద్వారా ధాన్యం సేకరణ ప్రక్రియలపై రైతులకుఅవగాహన కల్పించాలన్నారు. మధ్యవర్తులు, దళారుల బారిన పడి రైతులు

- తరువాయి 2లో..

# పురుషోత్తపట్నం ముత్యాలమ్మ దేవాలయానికి గొంగడి త్రిష రూ.2 లక్షలు వితరణ





**ఎటపాక, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం పురుషోత్తపట్నం గ్రామంలో గ్రామదేవతల ఆలయాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా ముత్యాలమ్మ తల్లి ఆలయానికి 2 లక్షల రూపాయలను వితరణగా గొంగడి త్రిష ఇవ్వడం జరిగింది. గొంగడి త్రిష తన తాత అయిన కేతిరెడ్డి గురువారెడ్డి పేరు మీద ముత్యాలమ్మ గుడి ఉన్నది. కావున వాళ్ల తాత పేరు నిలబడటం కోసం తన తండ్రి గొంగడి రామిరెడ్డి సహాయంతో తన అన్న గొంగడి వెంకటరామిరెడ్డి చేతుల మీదగా ముత్యాలమ్మ దేవాలయం ఎదురుగా ఊరి పెద్దలకి 2 లక్షల రూపాయలను అందజేయడం జరిగింది. క్రికెట్ రంగంలో అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు తెచ్చుకున్నా సొంత ఊరు పట్ల తనకు ఉన్న అభిమానానికి పురుషోత్తపట్నం గ్రామ ప్రజలు, పురప్రముఖులు ఈసందర్భంగా గొంగడి త్రిషను, తండ్రి గొంగడి రామిరెడ్డిని అభినందించారు. పురుషోత్తపట్నంలోని గ్రామదేవతల ఆలయాల పునర్వ్యవస్థీకరణలో గురువారంసంప్రోక్షణ కార్యక్రమం జరిగింది. ఈసంరక్షణ కార్యక్రమంలో పురుషోత్తపట్నంలోని గుడి కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, పురుషోత్తపట్నం గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించాలి

మొదటిపేజి తరువాయి

మోసపోకుండా ప్రభుత్వం రైతులకు కల్పిస్తున్న కనీస మద్దత్తు ధరలు, రైతు సేవాకేంద్రా ద్వారా ధాన్యం సేకరణ విధానాలపై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. రైతులందరూ ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రం ద్వారా తమ పంటను అమ్ముకోవాలని ఆయన సూచించారు. తేమ శాతం 17 వచ్చిన ధాన్యాన్ని రైతులు అమ్ము కుంటే ఏ గ్రేడ్ రకం 75 కేజీలకు రూ.1740, సాధారణ రకం 75 కేజీలకు రూ.1725లు పొందవచ్చన్నారు. రైతులు ధాన్యం అమ్మిన 24 గంటల నుంచి 36 గంటల్లో రైతుకు బ్యాంకు ఖాతాలో సొమ్ముజమచేయడం జరుగుతుందని ఆయనతెలిపారు. ధాన్యం సేకరణపై రైతులకు అవ గాహన కల్పించే ఉద్దేశంతో విస్తృత ప్రచారం గావించాలని అధికారులను ఆదేశించారు. దళారులకు, మధ్యవర్తులకు ధాన్యం అమ్మి రైతులు నష్టపోవద్దని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి సూచించారు. కోనసీమ జిల్లాలో 379 ధాన్యం కొనుగోలు కేంద్రాలను కొనుగోలు ప్రక్రియను అమలు చేసేందుకు 268టిఏలు, 268 డేటాఎంట్రీ ఆపరేటర్లు,243 హెల్పర్లు,141 కస్టోడి యన్ ఆఫీసర్లతో రైతు సేవ కేంద్రాలలో ఏర్పాటు చేశామని,ధాన్యం సేకరణకు అవసరమైన గోనే సంచులను, హమాలీలను, జిపిఎస్ కోఆర్డినేట్స్ టు రవాణా వాహనాలను ఏర్పాటు చేశామన్నారు ధాన్యం కొనుగోలు, తేమ పరిశీలన, పరికరాలు నిధులు వద్ద ఆర్ఎస్కేలు వద్ద వ్యత్యాసాలు రాకుండా ఒకే రకమైన పరిక రాలు ఏర్పాటు చేశామన్నారు. ఆన్లైన్ విధానంపై పూర్తిస్థాయి శిక్షణ ఇచ్చామన్నారు. రైతులు ధాన్యం అమ్మేటప్పుడు సమస్య వచ్చినట్లయితే దాన్యం కొనుగోలు కేంద్రాలలో సంప్రదించి నట్లయితే అట్టి సమస్యను సిబ్బంది పరిష్కరిస్తారని ఆమె తెలిపారు. ఎటువంటి సందేహాలు ఇబ్బందులు ఉన్న కమాండ్ కంట్రోల్ నందు సంప్రదించాలని ఆమె సూచించారు. ప్రతి మండలంలో ఉత్పత్తులు బేరీజు వేస్తూ అన్ని రైతు సేవాకేంద్రాలకు లక్ష్యాలు నిర్దేశించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు పీ.శ్రీకర్, కే.మాధవి, డి.అఖిల, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ బాల సరస్వతి, సహాయ మేనేజర్ నాగేశ్వరరావు డిఎస్ఓ అడపా ఉదయ భాస్కర్, జిల్లా వ్యవసాయ అధికారి బోసుబాబు, డిసిఓ మురళీకృష్ణ, మార్కెటింగ్ ఏడి విశాలాక్షి, తూనికలు కొలతలు కంట్రోలర్ రాజేష్, మిల్లర్ల అసోసియేషన్ ప్రెసిడెంట్లు లక్ష్మీనారాయణ, చౌదరి, తాసిల్దార్లు పాల్గొన్నారు.

## తాడిమళ్లలో విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి

మొదటిపేజి తరువాయి

కోలా ధనరాజ్ మృతదేహాన్ని స్వయంగా పరిశీలించి పరామర్శించారు. అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం బాధిత కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు.

విద్యుత్‌శాఖద్వారాపరిహారం ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రస్తుతం చేతికి వచ్చిన కొడుకును కోల్పోయి తీవ్ర దుఃఖంలో ఉన్న కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

విద్యుత్తు ప్రమాదాల్లో తరుచూ మానవులు ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు మనసును కలచివేస్తున్నా యన్నారు. బంగారు భవిష్యత్ ఉన్న యువకులు గోదావరిలో మునుగుతూ, ఇలా కరెంట్ షాక్‌తో మృతి చెందడం బాధా కరం అని ఆవేదన వ్యక్తం చేసారు.

మృతి చెందిన యువకుడికి జనసేన సభ్యత్వం ఉన్నట్లు తెలిసిందని, పార్టీ తరపున సాయం అందించేందుకు చర్యలు తీసుకుంటా అన్నారు. కొబ్బరి కార్మికులు విద్యుత్ విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరికి విద్యుత్ పై అవగాహన కల్పించాల్సిన బాధ్యత విద్యుత్ శాఖపై ఉందన్నారు.

## ఎస్‌ఎస్‌సి పరీక్ష ఫలితాలలో "ప్రతిభ విద్యానికేతన్ ప్రభంజనం







సామర్లకోట, మేజర్ న్యూస్ : ఆకాశమే హద్దుగా విస్తరిస్తున్న కీర్తి, "ప్రతిభ" కు రాలేరెవ్వరు పోటీ. అనిర్వచనీయమైన యాజమాన్య పర్యవేక్షణ, అంకితభావం కలిగిన ఉపాధ్యాయుల విద్యాబోధనా, వెరసి 596 మార్కులు సాధించిన ప్రతిభ విద్యార్థి "కుమారి బలుసు. రాధా కృష్ణ సాయి ".ఈ రోజు విడుదలైన ఎస్ ఎస్ సి పరీక్ష ఫలితాలలో మా విద్యార్థినిలు బి. రాధాకృష్ణ సాయి- 596,ఎస్ కే.కరీన సాహు- 592 ,కే.కావ్య శ్రీ - 585 . మార్కులు సాధించారు- అదేవిధంగా 500 మార్కులకు పైగా సాధించిన విద్యార్థులు 53 మంది. ఇంతటి ఘన విజయానికి విజయానికి కారకులైన విద్యార్థులను, ఉపాధ్యాయులను, ప్రోతహించిన తల్లిదండ్రులను ప్రతిభ విద్యానికేతన్ విద్యా సంస్థల అధినేత ఎస్.వి.వి.జి. ప్రకాష్ , సెక్రటరీ సుధారాణి , ప్రిన్సిపాల్' సునీత , వైస్ ప్రిన్సిపాల్ శ్రీ గౌరీ గారు. అభినందనలు తెలియజేసారు.

## రెవెన్యూ అధికారుల సమావేశం ఫలవంతం కావాలి ..

మొదటిపేజి తరువాయి

కాకుండా ఫల వంతమైన దిశలో నిర్వహించాల్సింది ఉందన్నారు. గత సమావేశంలో తీసుకున్న సూచనలను సలహాలను తదుపరి సమావేశానికి చేరుకోవాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు జిల్లా రెవెన్యూ అధికారి టి.సీతా రామమూర్తి ఆర్డీవోలు ఆర్ కృష్ణ నాయక్ , రాణి సుస్మిత , హౌసింగ్ పిడి ఎస్ భాస్కర్ రెడ్డి, జిల్లా సర్వే అధికారి బి లక్ష్మీనారాయణ, కలెక్టరేట్ ఏవో ఆలీ,19 మండలాల తాసిల్దార్లు , కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే సొంతింటి కలనెరవేరుతుంది

మొదటిపేజి తరువాయి

సాగినిటీ సదుపాయం లేకపోవడంతో రెండు పంటలు పండించే సాగు భూములు బీడు భూములుగా మారడం జరిగిందని దీంతో అన్నదాతలు దిక్కు తోచన స్థితిలో పడ్డారని ఈ విషయం అసెంబ్లీలో సంబంధిత శాఖ మంత్రి, సీఎం దృష్టికి తీసుకు వెళ్ళడంతో పంట కాలువ పూడిక తీతకు నియోజకవర్గానికి కొన్ని కోట్లునిధులు మంజూరు చేయడం జరిగిందనిరాజవొమ్మంగి నుండి పనులు ప్రారంభించామని ఎమ్మెల్యే అన్నారు. అలానే పీఎం జన్మన్ ద్వారా మంజూరైన 76ఇళ్ల పట్టాలను లబ్ధిదారులు కు అందజేశారు. సచివాలయ సిబ్బంది ప్రతి గ్రామంలో పర్యటించి ఇల్లు లేని వారిని గుర్తించి ప్రభుత్వానికి నివేదిక ఇస్తే ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అలానే 2017 లో మంజూరైన ఇళ్లకు పెండింగ్ లో ఉన్న బిల్లులు ప్రభుత్వం త్వరలోనే మంజూరు చేయడంజరుగుతుంది అన్నారు. గత 5 ఏళ్లలోఏ ఒక్కరికి జగన్ ప్రభుత్వం ఇల్లు ఇవ్వలేదని కేవలం ఉమ్మడి కూటమి ప్రభుత్వం తోనే పేదవాడికి ఇల్లు వస్తుంది అన్నారు . అలానే ఇంట్లో ఎంతమంది పిల్లలు చదివితే అంతమందికి అమ్మ దీవెన, అలానే రైతులకు అన్నదాత సుఖీభవ ద్వారా 20,000 త్వరలోనే ఇవను న్నట్లు ఈ మేరకు విద్యాశాఖ మంత్రి లోకేష్ యోచిస్తున్నారు అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నారన్నారు. కేవలం 10 నెలల్లోనే మన ప్రభుత్వం చేసిన అభివృద్ధి మీ అందరికీ తెలుసు అని అలానే రానున్న స్థానిక సంస్థ ల ఎన్నికల్లో మన కూటమి సర్పంచ్లను అధిక మెజార్టీ తో గెలిపిస్తే గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయని ఆమె అభిప్రాయ పడ్డారు. ప్రతి గ్రామంలోఎమ్మెల్యే శిరీషదేవికి ప్రజలు హారతులు ఇచ్చి బ్రహ్మ రథం పట్టారు. పూల వర్షం కురిపించారు. చిక్లింత నుండి మారేడుపాక 17.10 లక్షలు, మారేడు బాక 17.70, మారేడు భాక నుండి జీ. శరభవరం 16.10, మారేడు బాకనుండి మేలిన వారి వీధి 17.10, వాతంగి నుండి పెద్దరెల్లంగిపాడు 16.20, జడ్డంగి నుండి రేవటిపాలెం 19.10, వాతంగి నుండి బలిజి పాడు 29.90 లక్షల వ్యయం తో జె జె ఎం నిధులు నుండి వాటర్ ట్యాంకులు, పైప్ లైన్ లకు ఎమ్మెల్యే శిరీషదేవిశంకుస్థాపన చేశారు. అలానే జడ్డంగిమదేరు ఆనకట్ట, దోనేల పాలెం, ఉర్లాకలపాడు గ్రామాలలో చేపడుతున్న ఇరిగేషన్ పనులకు భూమి పూజ చేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లోతా లక్ష్మణ్ రావు, మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, గణజాల తాతారావు, కేబుల్ మూర్తి, రెడ్డి రమణ, పెద్దిరెట్ల సత్తిబాబు, వాసంశెట్టి గంగాధర్, అధిక సంఖ్యలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. హౌసింగ్ అధికారి, ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ నాయక్, వివిధ శాఖల అధికారులు ఉన్నారు. స్థానిక్ సిఐ ఎన్ సన్యాసి నాయుడు ఆధ్వర్యంలో పోలీసులు విధులు నిర్వహించారు.

## బెల్ట్ షాపు నిర్వాహకుడి అరెస్టు : 7మద్యం సీసాలు స్వాధీనం

**పాలకొల్లు,మేజర్‌న్యూస్ :** ఎక్సైజ్ దాడులలో బెల్ట్ షాపు నిర్వాహకుడి అరెస్టు, 7 మద్యం సీసాల స్వాధీనం. ప్రోహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ నిర్వహించిన దాడులలో పాలకొల్లు మండలం, లంకలకోడేరు గ్రామంలో సి హెచ్ శ్రీనివాసు అను వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్దనుండి 7 మద్యం బాటిళ్ళను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ దాడులలో ఎస్ఐలు పి.మహేష్, జి.రఘు,సిబ్బంది పాల్గొన్నారు. బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని పాలకొల్లు ప్రొహిబిషన్ , ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మద్దాల శ్రీనివాస్ తెలిపారు.

# మరణించిన పెన్షన్‌దారుల భాగస్వామికి దరఖాస్తు చేసుకునే వెసులుబాటు

**– కలెక్టర్ ప్రశాంతి**



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్:** 01.12.2023 నుండి 31.10.2 024 వరకు మరణించిన పెన్షనర్ల జీవిత భాగస్వామి లకు ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల వివరాలు, పెన్షనర్ల మరణ ధృవీకరణ పత్రాన్ని అప్‌లోడ్ చేసేందుకు పోర్టల్ ప్రారంభించడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి గురువారం ఒక ప్రకటనలో తెలియచేసారు. ఇటీవల అమరావతిలో జరిగిన జిల్లా కలెక్టర్ల సమావేశంలో భాగంగా నవంబర్ తర్వాత మరణించిన పెన్షనర్ల జీవిత భాగస్వామి లకు పెన్షన్లు మంజూరు చేయడం జరిగిందనీ తెలియ చేయడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో 2024 నవంబర్ నెల కంటే ముందు మరణించిన వారి పెన్షనర్ల జీవిత భాగస్వామి పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పించాలని కోరడం జరిగిందన్నారు. ప్రతి వారం నిర్వహించే పిజి ఆర్ఎస్‌లో వితంతు, జీవిత భాగస్వామి పెన్షన్ కోసం అర్జీలు స్వీకరించడం జరుగుతోందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అటువంటి అర్హత కలిగిన పెన్షనర్ల జీవిత భాగస్వామి వారికి సమీపంలో ఉన్న సచివాలయం సిబ్బంది సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని తెలియ చేశారు. ఆమేరకు రాష్ట్ర ప్రభుత్వం 1.12.2023 నుంచి 31.10.2024 మధ్య మరణించిన పెన్షనర్ల జీవిత భాగస్వామి వివరాలు అప్లోడ్ చేయడం కోసం పోర్టల్ అందుబాటులో ఉంచినట్లు తెలియ చేశారు. కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మీ సమీపంలోని సచివాలయం సిబ్బంది ద్వారా దరఖాస్తులను అప్లోడ్ చేసుకోవాలని కలెక్టర్ పి ప్రశాంతి కోరారు. పి జి ఆర్ ఎస్, ఇతర విధానాలలో పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్న అర్జీలను పరిశీలించి ఆయా అర్జీదారుల ద్వారా దరఖాస్తు చేసుకునేలాగా జిల్లా గ్రామీణ అభివృద్ధి, మెప్మా ఆధ్వర్యంలో క్షేత్ర స్థాయి అధికారులు సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

–మండలాల వారీగా మరణ పింఛను దారుల వివరాలు 01.12.2023 నుండి 31.10.2024 వరకు

అనపర్తి 156., బిక్కవోలు 165 , చాగల్లు 152, దేవరపల్లి 163 , గోకవరం 154 , గోపాలపురం 165, కడియం 157 , కోరుకొండ 217,కొవ్వూరు 127, కొవ్వూరు అర్బన్ 42, నల్లజర్ల 176 , నిడదవోలు 142, నిడదవోలు (పట్టణ) 60, పెరవలి151, రాజమండ్రి అర్బన్ 303, రాజమండ్రి రూరల్ 234, రాజానగరం 241, రంగంపేట 158, సీతానగరం 173, తాళ్లపూడి 106, ఉండ్రాజవరం 166

# ప్రమాదవశాత్తు ఏలేరులో ఇరువురు మృతి



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** ఏలేరులో స్నానానికి దిగి అమ్మమ్మ మనవడు మృత్యువాత పడ్డారు. ఈ దుర్ఘటనకు సంబంధించి స్థానిక పోలీసులు అందించిన వివరాల ప్రకారం బుధవారం సాయంత్రం సాయంత్రం సుమారు 4 గంటలకు ప్రత్తిపాడు గ్రామంకు చెందిన అరటకోట్ల సత్యవతి వయసు సుమారు (52) మైలు స్నానం కొరకు తన కూతురు కొడుకు గొర్స వీర మనోజ్ (12)ని తోడు తీసుకుని వెళ్లి సాయంత్రం సుమారు 5 గంటల సమయం ఎర్రవరం గ్రామానికి సమీపంలో ఏలేరులో స్నానం చేసేందుకు దిగారు.ఇద్దరు ప్రమాదసాత్తు కాలువ పడిపోగా ఊపిరి ఆడక నీరు త్రాగి ఇరువురు అక్కడ కక్క డే మృత్యువాత పడ్డారు. మనోజ్ తల్లి ఫిర్యాదు పై ఏలేశ్వరం సబ్ ఇన్స్పెక్టర్ రామలింగేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి పోస్టుమార్టం అనంతరం బంధువులకు అప్పగించారు. మనోజు ఐదో తరగతి చదువుచున్నాడు.

# ఆదిత్య యూనివర్సిటీలో ఘనంగా ముగిసిన ఇంట్రామ్యూరల్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** సూరంపాలెం ఆదిత్య విశ్వవిద్యాలయంలో 2025 కి సంబంధించి ఇంట్రామ్యూరల్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఇంట్రామూరల్స్ సంబంధించి బాడ్మిం టన్, కబడ్డీ, ఖో ఖో, చెస్, వాలీబాల్, పోటీలు నిర్వహించడం జరిగింది. ఖోఖోలో మొత్తం 10 టీమ్స్ పాల్గొనగా పురుషుల విభాగంలో మొదటి స్థానం ఇసిఈ థర్డ్ ఇయర్ జట్టు, అలాగే రెండవ స్థానం ఎఐఎంఎల్ ఫస్ట్ ఇయర్స్ జట్టు సాధించాయి. మహిళా విభాగంలో ఎ ఐ ఎం ఎల్ ఫస్ట్ ఇయర్ మొదటి స్థానం, డేటా సైన్స్ ఫస్ట్ ఇయర్స్ రెండో స్థానం సాధించాయి. కబడ్డీలో మొత్తం 6 టీమ్స్ పాల్గొనగా మొదటి స్థానం మెకానికల్ థర్డ్ ఇయర్ జట్టు, రెండో స్థానం మెకానికల్ ఫస్ట్ ఇయర్ జట్టు సాధించాయి. అలాగే బాడ్మింటన్ పురుషులలో మెకానికల్ ఫస్ట్ ఇయర్ టి.సురేంద్ర, మహిళలలో ఇసిఈ ఫస్ట్ఇయర్ పి నదియా మొదటి స్థానాలు గెలుచుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యూనివ ర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సిలర్ డా.ఎమ్ శ్రీనివాస్ రెడ్డి విచ్చేసి విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రో వైస్ ఛాన్సిలర్ డా.ఎస్.రమాశ్రీ, డీన్ ప్రొఫెసర్ వి.సత్యనారాయణ, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం అధిపతి డా. ఎన్.రవి పాల్గొన్నారు.

# జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాద దాడులను ఖండించండి

**– మృతులకు నివాళిగా కొవ్వొత్తుల ర్యాలీ**




**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాద దాడులను ఖండిస్తూ పెద్దాపురం చిల్డ్రన్ క్లబ్ (పీసీసీ), ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన జరిగింది. గురువారం పెద్దాపురంలోని యాసలపు సూర్యారావు భవన్ నుంచి శోభా థియేటర్ మీదుగా భగత్ సింగ్ విగ్రహం వరకు ర్యాలీ జరిగింది.

ఈ ర్యాలీలో ఉగ్రవాదం నశించాలి, ఉగ్రదాడులను ఖండించాలని నినాదాల హోరెత్తించారు. కార్యక్రమంలో పీసీసీ గౌరవ అధ్యక్షులు బుద్ధా శ్రీనివాస్, కార్యదర్శి కూనిరెడ్డి అరుణ, పీసీసీ సభ్యులు అమృత, మణికంఠ, రవి కుమార్, దారపురెడ్డి క్రాంతికుమార్, దారపురెడ్డి కృష్ణ, పెంటయ్య పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాలలో కె.ఎస్.ఎన్. విద్యార్థుల ప్రతిభ

**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** 2024–25 విద్యా సంవత్సరానికి సంబంధించి పదవ తరగతి ఫలితాలలో పెద్దాపురం పరిధిలో గల కె.ఎస్.ఎన్. విద్యా సంస్థలో విద్యనభ్యసించిన పదవ తరగతి ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించి తమ ప్రతిభను కనబరచారని విద్యా సంస్థ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అర్జున్ సత్తిరెడ్డి, ప్రిన్సిపాల్ ఆర్.రాధాకృష్ణలు తెలిపారు. ఈ సందర్భంగా వారు తెలుపుతూ 600 మార్కులకు గాను జాహ్నవి అలేఖ్య 583/600, బి.వెంకట త్రినాథ్ అభిరామ్ 582/600 సాధించారని, అలాగే పరీక్షలు వ్రాసిన ప్రతీ ఇద్దరిలో ఒకరికి 500పైగా మార్కులు వచ్చాయని, 50శాతం పైగా విద్యార్థులు 500పైగా మార్కులు సాధించడం విద్యాసంస్థ కె.ఎస్.ఎన్. సొంతం అని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, కరస్పాండెంట్ కుమారి, డైరెక్టర్లు శ్రీను, ఏటి వెంకటేశ్వరరావులు ప్రత్యేకంగా అభినందించిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మల్లాం గ్రామంలో దళిత హక్కుల పోరాట సమితి పర్యటన

**– బహిష్కరణకు పాల్పడినవారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పిఠాపురం మండలం మల్లాం గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం అగ్రవర్ణాల వ్యక్తులు దళితులను సాంఘిక బహిష్కరణచేయడాన్ని ఖండిస్తున్నామని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు జేవి ప్రభాకర్ అన్నారు. గురువారం మల్లాం గ్రామంలో పర్యటించారు. షార్ట్ సర్క్యూట్ గురై మృతిచెందిన పల్లపు సురేష్ బాబు కుటుంబాన్ని పరామర్శించి సురేష్ చిత్రపటానికి నివాళి అర్పించారు. ప్రభుత్వం అన్ని విధాల సహాయం అందించే విధంగా పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. బహిష్కరణ జరిగిన తీరును గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పిఠాపురం స్థానిక సూర్యారాయ గ్రంథాలయంలో సాకా రామకృష్ణ అధ్యక్షతన బహిష్కరణ రాజ్యాంగ విరుద్ధం అనే అంశం మీద ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... నాగరికత విద్య విధానాలతో అభివృద్ధి చెందుతున్న సభ్య సమాజంలో సాంఘిక బహిష్కరణ లాంటివి ఘటనలు చోటు చేసుకోవడం బాధాకరమని, ఈ బహిష్కరణను దళిత హక్కుల పోరాట సమితి తరుపున తీవ్రంగా ఖండిస్తున్నామని, బహిష్కరణకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించకుండా అధికారులు శాంతి కమిటీ వేయడం సమంజసం కాదన్నారు. మృతుడు సురేష్ బాబు భార్యకి ఉద్యోగం కల్పించాలని, పిల్లల చదువుకి అయ్యే ఖర్చులు ప్రభుత్వమే భరించాలని, ఫ్లెక్సీలతో తలదాచుకుంటునందున గృహ నిర్మాణానికి ఆర్థిక సాయం అందించాలని, పిఠాపురంలో పర్యటన చేయనున్న పవన్ కళ్యాణ్ మల్లాం గ్రామంలో పర్యాటించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కే బోడకొండ, విశాఖ జిల్లా సమితి అధ్యక్షులు టైగర్ ఎస్. రాజు, కార్యదర్శి రాంబాబు, లిబరేషన్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొడుగు సత్యనారాయణ, 16వ వార్డు కౌన్సిలర్ పెదపాటి రాజేష్ కుమార్, ఆంధ్రా మాల మహానాడు జిల్లా నాయకులు కందవల్లి సుబ్బారావు, దడాల చిట్టిబాబు పాల్గొన్నారు.

**Kakinada Municipal Corporation**

'e' Procurement Notification

Roc. No. 2502/2025/E4, Dt : 22-04-2025

Tenders invited through ap e procurement platform for 08 works with an estimated contract value of **Rs.42,47,013/-** from the eligible contractors in the following manner.

**Eight Works for an amount of Rs.42,47,013/-**

Last date and time for downloading bid documents : 29.04.2025 upto 10:00 AM

Last date and time for submission of bids : 29.04.2025 upto 10:30 AM

**Tender Inviting Authority :**

**Commissioner, Municipal Corporation, Kakinada.**

Mail : kkd_mplcorp@yahoo.com

Call Centre Phone : 0884-2357722

Further details can be seen at 'e' procurement market place @www.apeprocurement.gov.in

Yours faithfully,

Sd/- **Bhawna, I.A.S.,**

**Commissioner,**

**Municipal Corporation, Kakinada**

# రీ సర్వే ప్రక్రియ అత్యంత పారదర్శకంగా ఉండాలి

**– జాయింట్ కలెక్టర్ నిశాంతి**



**అమలాపురం, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రీసర్వే ప్రక్రియ చట్టపరమైన సూత్రాలు,సహజ న్యాయానికి కట్టుబడి అధునాతన సాంకేతికతతో అత్యంత పారదర్శకంగా భవిష్యత్తులో ఎటువంటి వివాదాలకు ఆస్కారం లేని రీతిలో నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిషాంతి రెవెన్యూ సర్వే సిబ్బందిని ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ నందు రెవెన్యూ సర్వే సిబ్బందితో సమావేశం నిర్వహించి రెండో దశ రీ సర్వే ప్రక్రియ నిర్వహణపై సమీక్షించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ గతంలో జరిగిన తప్పులు పునరావృతం కాకుండారీసర్వేకార్యకలాపాలు సజావుగా నిర్వహించాల న్నారు రెవెన్యూ రికార్డులలోని లోపాలను సరిది ద్దడం భవిష్యత్ తరాలకు బాగా నిర్మాణాత్మక వ్యవస్థను ఏర్పాటు చేయడమే సర్వే యొక్క ప్రధాన ఉద్దేశమన్నారు. రీసర్వే వాస్తవ పరిస్థితులు ప్రతిబింబించేలా నిజమైన లబ్ధిదారులకు తగిన గుర్తింపు లభించేలా అత్యంత పారదర్శకంగా జవాబుదారీతనంతో నిర్వహించాలన్నారు సుదీర్ఘకాలంగా, హద్దులు, తదితర సమస్యలకు సర్వేలో వేగంగా పరిష్కారం ఉంటుందన్న విషయాలను రైతులకు తెలియజేయాలని గ్రామాలలో నిర్వహించే గ్రామ సభలో భూయజమానులు పాల్గొనాలని, రైతులు రీసర్వే పై పూర్తి అవగాహనతో ఉండి సర్వేకు హాజరై అధికారులకు సహకరించాలన్నారు రీ సర్వే యొక్క ప్రాముఖ్యతను మరియు ప్రక్రియను ప్రజలకు తెలియ జేయ డానికి గ్రామాల్లో అవగాహన సభలు ర్యాలీలు నిర్వహించాలన్నారు.

భూ రికార్డులను మరింత కచ్చితంగా పారదర్శకంగా తయారు చేయడం, భూ సంబంధిత వివాదా లను పూర్తిగా తగ్గించడం ఈ సర్వే యొక్క ముఖ్య ఉద్దేశ్యమన్నారు. గ్రామ బ్లాక్ సరిహద్దులను గుర్తించి, మ్యాప్లలో నమోదు చేస్తూ సరిహద్దు రాళ్లను ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి గ్రామాన్ని కొన్ని బ్లాకులుగా విభజించాలన్నారు. గ్రౌండ్ ట్రూ తింగ్ వాల్యూయేషన్ లను డ్రోన్ ద్వారా తీసిన చిత్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, వాస్తవ పరిస్థితులతో సరిపోల్చాలన్నారు.

సర్వే చేసిన డేటాను ఉపయోగించి భూ రికార్డులను తయారు చేసి వాటిని డిజిటలైజ్ చేయాలన్నారు. ఈ రెండవ దశలో ప్రతి ప్రక్రియకు గడువులు విధించారని ఆమె తెలిపారు. ప్రస్తుతం కొనసాగుతున్న రెండో దశ సర్వేలో మే ఒకటి వరకు అవగాహన ర్యాలీలు, గ్రామ సభలు నిర్వహించాలని, గ్రామ బ్లాక్ సరిహద్దులు కొరకు ఐదు రోజులు, ప్రభుత్వ భూములు గుర్తింపుకు ఐదు రోజులు రెగ్యులర్ సర్వే కొరకు 25 రోజులు సిస్టం జనరేషన్ మ్యాపుల రూపకల్పనకు ఐదు రోజులు గడువులు విధించారన్నారు. జూన్ 21 నాటికి రెండో రీసర్వే పూర్తి చేయాలని ఆమె సూచించారు. 13 నోటిఫికేషన్ జారీలో ఇబ్బందులు ఎదురైనట్లయితే జస్టిఫికేషన్ నివేదికను సమర్పించాలన్నారు. గ్రామ సర్వేయర్లు వీఆర్వోల సామర్థ్యాలను అంచనా వేసేందుకు మండలాల వారీగా సామర్థ్యపరీక్షలు నిర్వహించాలని సూచించారు ప్రశ్నావళిని ముద్రించేటప్పుడు ఎటువంటి లీకేజీకి ఆస్కారం లేకుండా తాసిల్దారులు జాగ్రత్తలు పాటించాలన్నారు. గ్రామ మండల, సర్వేయర్లు రీసర్వే డీటీలు, తాసిల్దార్లు తమ తమ లాగిన్లుకు వచ్చిన డేటాను కచ్చితంగా అధికారులకు తమ లాగిన్‌ల ద్వారా సమర్పించాలన్నారు. రీ సర్వే మొబైల్ యాప్‌లో సిబ్బంది హాజరు నోటీసులు జారీ రైతులకు సమాచారం తనిఖీ నివేదికలు వంటి పలు అంశాలు పొందుపరుస్తూ పారదర్శకంగా సర్వే నిర్వహించాలన్నారు.
ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రాజకుమారి ఆర్డీవోలు పి.శ్రీకర్, డి.అఖిల, కే.మాధవి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి కే.ప్రభాకర్, తాసిల్దారులు, ఆర్.ఎస్.డి.టి లు, గ్రామ మండల సర్వేయర్లు పాల్గొన్నారు.

# నాటుసారాపై దాడులు

**– ముగ్గురు ముద్దాయిల అరెస్ట్**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ నార్త్ ప్రొహిబిషన్ & ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ రామ్మోహనరావు ఆధ్వర్యంలో గురువారం దాడులు నిర్వహించి 2 లీటర్ల నాటుసారాయిని స్వాధీనపరచుకుని ఇద్దరు ముద్దాయిలను అరెస్టు చేసి కోర్టుకు పంపించారు. మరియు క్రైం.నెం. 15/2025 తేదీ 08.01.2025 కేసులో గల అబ్స్కాండెడ్ ముద్దాయిని అరెస్టు చేసి కోర్టుకు పంపించారు. వారికి 14 రోజుల రిమాండ్ విధించడం జరిగింది. వివరాలు ఇలా వున్నాయి..కాకినాడ రూరల్ మండలంలోని రాయుడుపాలెం దగ్గర కొత్తూరు గ్రామానికి చెందిన పితాని పద్మ మరియు ఈమెకు నాటుసారా ఇచ్చిన యు.కొత్తపల్లికి మండలానికి చెందిన శొంఠివారిపాకల గ్రామానికి చెందిన వసం గంగా పార్వతి మరియు క్రైం.నెం. 15/2025 తేదీ 08.01.2025 కేసులో పరారీలో వున్న పోలారపు పార్వతి అనే ముద్దాయిని, ముగ్గురు ముద్దాయిలను అరెస్టు చేసి కోర్టుకు తరలించగా కోర్టు 14 రోజులు రిమాండ్ విధించింది. ఈ దాడులలో కాకినాడ నార్త్ సిఐ రామ్మోహనరావు, ఎస్సైలు ఎం.వి.వి .బి. కుమార్, బి.ఎన్.ఎస్.వరహాలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## వంకాయల హరిప్రియకు అభినందనలు వెల్లువ



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** పది ఫలితాల్లో 591 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచిన ఏలేశ్వరం శ్రీవిద్య స్కూల్ విద్యార్థిని వంకాయల హరిప్రియను పలు అభినందించారు. 593 మార్కులు సాధించిన కొప్పుల శ్రీరామ్ ను కాకినాడ జిల్లా ఎంపీటీసీల సమైక్య అధ్యక్షులు గొల్లపల్లి బుజ్జి, నగర పంచాయతీ చైర్పర్సన్ అలమండ సత్యవతి చలమయ్య, మండల తెలుగుదేశం నాయకులు ముదిరెడ్డి గోపాలకృష్ణ తదితరులు దుస్సాలువతో సత్కరించి ఆమెకు అభినందనలు తెలియజేశారు.

# మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం

**– పాల్గొన్న ఎంపిడిఓ డి.శ్రీలలిత**



**పెద్దాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం పెద్దాపురం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ డి.శ్రీలలిత ఆధ్వర్యంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం నిర్వహించారు. దీనిలో భాగంగా ఎంపిడిఓ డి.శ్రీలలిత గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి మాట్లాడుతూ, ఏప్రిల్ 24న 73వ రాజ్యాంగ సవరణ ద్వారా పంచాయతీరాజ్ చట్టం చేయబడిందని, అప్పటి నుండి పంచాయతీ రాజ్ దినోత్సవం గ్రామ పంచాయతీలలో నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు. మండల పరిధిలో గల అన్ని శాఖలు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను గుర్తించడం, అభివృద్ధి గురించి చర్చించడం, ఉద్యోగులు, ప్రజలు గ్రామాల సుస్థిరాభివృద్ధికి కృషి చేయడంతో పాటు సమిష్టిగా పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు. అనంతరం స్లోగన్స్ వినిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు బత్తిన రమణమ్మ, కాలె అనూరాధ, కోఆప్షన్ మెంబర్ బిక్కిన శేషకుమారి, మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ సత్యనారాయణమూర్తి, సీనియర్ అసిస్టెంట్, సిబ్బంది మహేష్, రాజు, సుధాకర్, రోజా, లీల, సుశీల, తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రపురంలో
## ఈ నెల 26, 27 తేదీల్లో జాబ్ మేళాలు

**– నిరుద్యోగాన్ని రూపుమాపే దిశగా మంత్రి సుభాష్ ప్రణాళిక**



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** నిరుద్యోగ నిర్మూలన కోసం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో ఈనెల 26, 27 తేదీల్లో రామచంద్రపురంలోని కెవిఆర్ హాస్పిటల్ వద్ద ఉన్న ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళాలు నిర్వహిస్తున్నట్టు మంత్రివర్యులు కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. రామచంద్రపురం నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్య లేకుండా చేసేందుకు వారం వారం జాబ్ మేళా కార్యక్రమంలో భాగంగా ఈనెల 26న అమర్ రాజా కంపెనీ చిత్తూర్ లో పనిచేసే విధంగా టెన్త్, ఇంటర్, ఐటిఐ లలో పాస్ / ఫెయిల్ అయిన 18 నుంచి 35 సంవత్సరాలలోపు వయసు ఉన్న అభ్యర్థులు జాబ్ మేళాకు హాజరు కావాలని అని తెలిపారు. అభ్యర్థుల అర్హతను బట్టి 12- 24 నెలల శిక్షణ కాలంలో రూ.12,500 వేలు నుంచి 15 వేలు స్టైపండ్‌తో శిక్షణ, శిక్షణానంతరం రూ.22 వేలు (సీటీసీ జీతం) ఉచిత భోజన వసతి కల్పిస్తారని తెలిపారు. అలాగే ఈనెల 27న హీరో మోటార్స్ కంపెనీ శ్రీ సిటీ, తడ గ్రామం, తిరుపతి జిల్లాలో ఆపరేటర్‌గా పనిచేయుటకు టెన్త్, ఇంటర్, ఐటిఐ, డిగ్రీ చదువుకుని, 18 నుంచి 27 ఏళ్ల లోపు వయసు ఉన్న అభ్యర్థులు అర్హులన్నారు. ఎన్నికైన అభ్యర్థులకు రూ.20 నుంచి 22 వేలు జీతం ఉంటుందని, వీరికి కూడా రవాణా, భోజన వసతి సౌకర్యాలు కల్పిస్తారన్నారు. మరిన్ని వివరాలు కోసం సెల్ నెంబర్: 95154 81671లో సంప్రదించాలని కోరారు.


# చలివేంద్రం ప్రారంభించిన కౌడా చైర్మన్






**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం వద్ద దేవదాయ, ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం, శ్రీ విశ్వేశ్వర చంద్రశేఖర స్వామివార్ల దేవస్థానం, శ్రీ మంగిపూడి లక్ష్మీ నరసింహ సంస్కృత పాఠశాల & చలివేంద్రం, స్పెసిఫిక్ ఎండోమెంట్) ల ఆధ్వర్యంల దేవస్థాన కార్యనిర్వాహణాధికారి సాయిప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గురువారం కౌడా చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌడా చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) మాట్లాడుతూ దేవదాయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో వేసవి దృష్ట్యా ఈ చలివేంద్రం ఏర్పాటు చేయడం మంచి కార్యక్రమం చేపట్టారని, కావున బాటసారులు, ప్రజలు ఈ చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పట్టణాధ్యక్షులు పోలమరశెట్టి సత్తిబాబు, జనసేన నాయకులు లక్ష్మణ దివాకర్, పలువురు జనసేన నాయకులు, కార్యకర్తలు, దేవస్థాన సిబ్బంది రావాడ దుర్గాప్రసాద్, రాజుబాబు, తదితరులు పాల్గొన్నారు. దీనిలో భాగంగా మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు వేసవి దృష్ట్యా దేవదాయ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ మరియు కార్యనిర్వాహణాధికారిణి కె.విజయలక్ష్మీ ఆధ్వర్యంలో భక్తులకు, బాటసారులకు వేసవి దాహార్తిని తీర్చేందుకు దేవస్థానం వద్ద చలివేంద్రం ఏర్పాటు చేసిన చలివేంద్రం వద్ద మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది వెంకటరమణ, గౌరి, వరహాలు, లోవ, శివ, బాటసారులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రవేశ పరీక్షల సన్నద్ధతపై సమీక్షలు



**అమలాపురం, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలకు ఈనెల 25వ తేదీన ప్రవేశ పరీక్షలు నిర్వహించనున్నట్లు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా డిఆర్‌ఓ బివిఎన్ రాజకుమారి వెల్లడించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని డిఆర్‌ఓ ఛాంబర్ నందు కాకినాడ జిల్లా తుని గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ హేమలత, పరీక్షా కేంద్రాల ముఖ్య పర్య వేక్షకులు లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో ఈనెల 25 శుక్రవారం నిర్వహించనున్న ప్రవేశ పరీక్షల సన్నద్ధతపై సమీక్షించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గురుకుల పాఠశాలు, ఏపీఆర్ జేసీ, ఏపీఆర్డీసీ సెట్-2025 ప్రవేశ పరీక్షలు నిర్వహణకై డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో అమలాపురం నందు రెండు పరీక్షా కేంద్రాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏపీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో 5 నుంచి 8వ తరగతి వరకు ప్రవేశాలకు బ్యాక్ లాక్ కు సంబంధించి 40 మంది విద్యార్థులు పరీక్ష కు హాజ రుకానున్నట్టు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో ప్రవేశాల కొరకు ప్రవేశ పరీక్ష రాసేందుకు జిల్లావ్యా ప్తంగా 285 మంది హాజరు కానున్నారని ఆమె తెలిపారు. వీరి కొరకు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల అమలాపురం, మహాత్మా గాంధీ మున్సిపల్ హైస్కూల్ వి అగ్రహారం నందు ప్రవేశ పరీక్షలు నిర్వ హించనున్నట్లు ఆమె వెల్లడించారు. గురుకులాలలో 5,6,7,8 ప్రవేశ పరీక్ష ఈనెల 25వ తేదీ శుక్రవారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు నిర్వహిస్తారని తెలిపారు. అభ్యర్థులు ఒక్క నిమిషం ఆలస్యంగా హాజరైనప్పటికీ అనుమతించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీ ప్రవేశాలు, డిగ్రీ కాలేజీల్లో ప్రవేశాల కొరకు ప్రవేశ పరీక్ష మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఈ యొక్క ప్రవేశ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో ఇటువంటి మాస్ కాపీయింగ్ మాల్ ప్రాక్టీసెస్‌కు ఆస్కారం లేకుండా విజయవంతంగా నిర్వహించాలని ఆమె సూచించారు. రెండు పరీక్షా కేంద్రాల వద్ద త్రాగునీరు నిరంతర విద్యుత్ సరఫరా ప్రాథ మిక చికిత్స వైద్య శిబిరం, ఓఆర్ఎస్ ప్యాకెట్లు సరఫరా వంటి కనీస వసతులను కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రవేశ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ బి.హనుమంతరావు, చీఫ్ సూపర్ ఇంటెండెంట్‌లు జి.నాగ సుబ్బారావు, వి.విజయ కుమారి, ట్రాన్స్కో ఎఈ ఆనందరాజు తదితరులు పాల్గొన్నారు.

# కానూరు గ్రామపంచాయతీ వద్ద పంచాయతీరాజ్ దినోత్సవం

**పెరవలి, మేజర్ న్యూస్ :** 24 ఏప్రిల్ 2025 వ తేదీన జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం పురస్కరించుకొని ఏప్రిల్ 24వ తేదీ గురువారం తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం కానూరు గ్రామపంచాయతీ కార్యాలయం నందు సర్పంచ్ భావన మధు పూర్ణ చందు అధ్యక్షతన గ్రామసభ నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా సర్పంచ్ భావన మధు పూర్ణ చందు మాట్లాడుతూ 1993 ఏప్రిల్ 24న 73వ రాజ్యాంగ సవరణ ద్వారాపంచాయతీరాజ్ చట్టం చేయబడిందని మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ 2010 సంవత్సరం నుండి ఏప్రిల్ 24 పంచాయతీరాజ్ దినోత్సవం నిర్వహించడం ప్రారంభించారని తెలియజేశారు. ఈ గ్రామ సభలో గ్రామపంచాయతీ పరిధిలో గల అన్ని శాఖలు గ్రామంలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను గుర్తించడం ఇప్పుడు వరకు జరిగిన అభివృద్ధి గురించి చర్చించడం జరుగుతుందని తెలియజేశారు. గ్రామంలో అందరూ అనగా ప్రజలు మరియు ఉద్యోగులు గ్రామ సుస్థిర అభివృద్ధికి కృషి చేయాలని సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ -1 కోలా



లక్ష్మీ సీతయ్య నాయుడు, గ్రామ సచివాలయ ఉద్యోగులు, వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో పండుగ వాతావరణం



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ గ్రామాలలో పట్టణాలలో రెండో విడత పండుగ వాతావరణం ఏర్పడిందని ఏలేశ్వరం మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు గొల్లపల్లి బుజ్జి అన్నారు. గురువారం ఆయన మండలంలో పలు సిసి రోడ్లకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ అభివృద్ధే పరమావధిగా ప్రత్తిపాడు శాసన సభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా పనిచేస్తున్నారు అని అన్నారు. ఇందులో భాగంగా ఏలేశ్వరం మండలం గత ఐదు సంవత్సరాల కాలంలో వెనుకబడి ఉందని ఈ మండలాన్ని ఎట్టి పరిస్థితిలో అయినా ముందుకు తీసుకెళ్లాలనే ఉద్దేశంతో ప్రత్తిపాడు శాసనసభ్యులు వరుపుల సత్య ప్రభ రాజా పనిచేస్తున్నారన్నారు. గడచిన ఆరు నెలల కాలంలో సుమారు ఒక కోటి 30 లక్షల 25వేల నిధులతో ఏలేశ్వరం మండలంలో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాలని ఆదేశించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని వేగవంతం చేసి మండలం మొత్తం సిసి రోడ్లు నిర్మించాలని ఉద్దేశంతో కాకినాడ జిల్లాలో ఉన్న 21 మండలాల్లోనూ ఏలేశ్వరం మండలం మొట్టమొదటి స్థానం సంపాదించింది అని చెప్పుకోవడానికి గల కారణం ప్రత్తిపాడు శాసనసభ్యులు వరుపుల సత్యప్రభ కృషి అని ఆయన కొనియాడారు.

అంతేకాకుండా గ్రామానికి మరొక గ్రాంటును తీసుకువచ్చి బీటీ రోడ్లు వేసేందుకు ఆమె కృషి చేశారని అన్నారు. ఎంజిఎన్‌ఆర్ఇజిఎస్ నుండి రెండు కోట్ల నిధులను తీసుకురావడం జరిగిందని ఇందులో భాగంగా భద్రవరం 5 లక్షల రూపాయలు, లింగంపర్తి 8 లక్షల రూపాయలతో గ్రామాలలో గురువారం ఈ రోడ్లకు శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వరుపుల తమ్మయ్య బాబు. టిడిపి మండల అధ్యక్షులు సూతి బురయ్య. ఎంపీడీఓ కె వి సూర్యనారాయణ .తిరుమాలి ఎంపీటీసీ పసల సూరిబాబు. ఎంపీటీసీ కొప్పుల బాబ్జి. జ్యోతుల పెద్దబాబు. బస్స ప్రసాదు. మైరాల కనకారావు. చిక్కాల లక్ష్మణరావు. పైల శ్రీధర్. నూకతాటి ఈశ్వరుడు. . పంచాయతీరాజ్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం




**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా రంపచోడవరం పంచాయతీరాజ్ సబ్ డివిజన్ కార్యాలయం వద్ద గురువారం మొక్కలు నాటారు. ఏటా ఏప్రిల్ 24వ తేదీన జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని నిర్వహిస్తారని పంచాయతీరాజ్ డిఇ వెంకటరమణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా రంపచోడవరం పంచాయతీరాజ్ కార్యాలయం ఆవరణలో డిఇ వెంకటరమణ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డిఇ వెంకటరమణతో పాటు ఇంజనీరింగ్ సిబ్బంది సమీర్, చందు, రామకృష్ణ, రవి, సన్నీ, సువర్ణ పాల్గొన్నారు.

# టెన్త్ ఏపీ టాపర్లకు అభినందన

**- ఆశీర్వదించి అభయమిచ్చిన ఎంపీ సానా సతీష్ బాబు**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** పదోతరగతి పరీక్షా ఫలితాల్లో నూటికి నూరు శాతం మార్కులు సాధించి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో కనివినిఎరుగని రీతిలో 600/600 మార్కులు సాధించి విజయ కేతనం ఎగురావేసిన యాళ్ళ నేహాంజలికి గురువారం రాజ్యసభ సభ్యులు సానా సతీష్‌బాబు నేరుగా నేహాంజలి తండ్రి యాళ్ళ శ్రీనివాసరావుకి ఫోనుచేసి ప్రత్యేక అభినందనలు తెలిపారు. అంతేగాకుండా ఎంపీ కార్యాలయ ప్రతినిధులు మేకా లక్ష్మ మూర్తి, సానా సతీష్ బాబు పౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్ లను పంపించి పదో తరగతి పరీక్ష ఫలితాల్లో అద్భుత విజయం కైవశం చేసుకున్న నేహాంజలిని స్వయంగా శాలువగప్పి సత్కారం చేసి జ్ఞాపిక, గిఫ్ట్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్పి సతీష్ బాబు నేహాంజలి సాధించిన ఘనత తనకు గర్వంగా ఉందన్నారు. భవిష్యత్‌లో నేహాంజలి ఆశయం, లక్ష్యం నెరవేరాలని కోరుకుంటూ న్నానని అన్నారు. ఈసారి కాకినాడ వచ్చిన వెంటనే నేహాంజలిని స్వయంగా కలుస్తానని అన్నారు. ఆమె ఉన్నత చదువుకు సంభం దించి ఎటువంటి సహాయం కావాలన్న తాను సిద్ధంగా ఉన్నానని భోరోసా ఇచ్చినట్లు నేహాంజలి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేసా రు. అలాగే కాకినాడ రూరల్ డా. బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాం ఀశాలలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా తృతీయ స్థానం సాధించిన సీలి సుచిత్రను కాకినాడ క్యాంపు కార్యాలయంలో సన్మానించారు.

## ఫిషర్ మెన్ సొసైటీ అధ్యక్షునిగా కాకరపల్లి కామేష్

**-కాత్రావులపల్లిలో ప్రశాంతంగా మత్స్య సహకార సంఘం ఎన్నికలు**



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** మండలంలోని కాత్రావుల పల్లి మత్స్య సహకార ఎన్నికల్లో కాకరపల్లి కామేష్ అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. గ్రామంలోని మత్స్యశాఖ సంఘం లి.నెం.బి-33 ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఈ ఎన్నికల్లో కాకరపల్లి కామేశ్వరరావు ప్యానెల్కు చెందిన పోటీ చేసిన తొమ్మిది మంది డైరెక్టర్లు గెలు పొందారు. ఎన్నికల అధికారి సీహెచ్. ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ.. సంఘంలో మొత్తం 304 మంది సభ్యులు ఉండగా 296 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు తెలిపారు. గెలుపొందిన డైరెక్టర్ పేర్లు ప్రకటించి నియామకపత్రాన్ని అందించారు. సంఘ అధ్యక్షుడిగా కామేశ్వర రావు, ఉపాధ్యక్షుడిగా కామరాజు, డైరెక్టర్లుగా కృష్ణ, గంగరాజు, వీరభద్రరావు, చంద్రరావు, ఎం.మురళికృష్ణ, ఆర్.రాం బాబు, వి.సూరిబాబులు ఎన్నికయ్యారు.

# ఉత్తమమైన సేవ చలివేంద్రాల ఏర్పాటు - డా. సర్రాజా




**కాకినాడ, మేజర్ న్యూస్ :** జాతీయ జల విజ్ఞాన సంస్థ ఉన్నతాధికారి కవికొండల వెంకట రత్న వరప్రసాద్, జానకి సంయుక్తాధ్వర్యంలో స్థానిక ఆర్టీవో కార్యాలయ సమీపాన ఏర్పాటుచేసిన సమ్మర్ వాటర్ క్యాంపును జాతీయ జల విజ్ఞాన సంస్థ కాకినాడ సెంటర్ సీనియర్ హెడ్ సైంటిస్ట్ డాక్టర్ సర్రాజా వెంకట విజయ్ కుమార్ గురువారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో చలివేంద్రాలు నిర్వహించడం ఎంతో ఉత్తమమైన సేవగా కొనియాడారు. కేంద్రప్రభుత్వ ఉద్యోగిగావుంటూ సామజికసేవాకార్యక్రమాల నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధకనబరచడం అభినందనీయమని అన్నారు.

చలివేంద్ర వ్యవస్థాపకులు వరప్రసాద్ మాట్లాడుతూ ఆర్ ఆర్ నగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల సహకారంతో ఈ చలివేంద్రాన్ని సుమారు మూడు మాసాల పాటు నిర్వహించ దలిచామని అన్నారు. ప్రతి రోజు వెయ్యి లీటర్ల మజ్జిగ 5వేల లీటర్ల మంచినీరు పంపిణీ చేయదలిచామని, దీనికోసం ప్రత్యేక సిబ్బందిని కూడా ఏర్పాటు చేశామని వరప్రసాద్ చెప్పారు.గత 25 సంవత్సరాలుగా చలివేంద్రాన్ని నిర్వహిస్తున్నామని వివరించారు. తాను లయన్స్ క్లబ్ ఎలైట్ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ సమాజానికి తన వంతు వ్యక్తిగత సేవలు అందించాల్నదే తన జీవితాశయమని చెప్పారు. అందులో భాగంగానే గత సంవత్సరం కూడా ఇదే ప్రాంగణంలో చలివేంద్రాన్ని నిర్వహించానని మంచి స్పందన వచ్చిందని వరప్రసాద్ చెప్పారు.లయన్స్ ఫాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ ముంజునూరి విశ్వేశ్వరరావు ప్రత్యేక ఆశీస్సులతోతాను సేవా కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నాని అనేక పలు అంశాలను ప్రస్తావించారు. జలవిజ్ఞాన సంస్థ కాకినాడ సెంటర్ హెడ్ సైంటిస్ట్ విజయ్ కుమార్ మరియు ఆర్ ఆర్ నగర్ కమిటీ సభ్యులుసహకారాలు అందిస్తున్నారని ధన్యవాదాలు తెలుపుకున్నారు.కార్యక్రమంలో ప్రముఖ సంస్కృత పండితురాలు గోపరాజు శేషు, లయన్స్ ఎలైట్ క్లబ్ పూర్వ అధ్యక్షులు మండలిక వెంకట శాస్త్రి, జాగీర్దార్ప్రేమ్ కుమార్, ద్వారంపూడి శ్రీనివాసరెడ్డి, ముంజులూరి దయానంద్, ఫణి కుమార్, నాగేశ్వరరావు తోపాటు పలువురు పాల్గొన్నారు.

## జస్టిస్ ఆనందినిని మర్యాదపూర్వకంగా కలిసిన జెసి రాహుల్, కమిషనర్ భావన





కాకినాడ, మేజర్ న్యూస్ : మూడవ అడిషనల్ జిల్లా జడ్జిగా నూతనంగా నియమితులైన జస్టిస్ జి.ఆనందినిని గురువారం కాకినాడ కోర్టు కాంప్లెక్స్ ఆమె కార్యాలయంలో జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, కాకినాడ కమిషనర్ భావన మర్యాదపూర్వకంగా కలిశారు.

# పీఎం సూర్య ఘర్ యోజన పథకంపై అవగాహన సమావేశం



పెరవలి, మేజర్ న్యూస్ : పెరవలి మండల సమైక్య కార్యాలయం నందు ఏప్రిల్ 24వ తేదీ గురువారం పీఎం సూర్య ఘర్ యోజన పథకం పై అవగాహన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏపీఈపీడీసీఎల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.యు. బి శ్రీధర్ నిడదవోలు వారు హాజరై ఈ పథకం గురించి సవివరంగా లబ్ధిదారులకు మరియు వివో ఏలకుతెలియజేయడం జరిగింది. అదేవిధంగా ఈ కార్యక్రమం ఏపీ ఈపీడీసీఎల్ అసిస్టెంట్ ఇంజనీర్ యం. డేవిడ్ నిశ్చల్ పెరవలి వారు యొక్క విధి విధానాలు గురించి తెలియజేశారు. అదేవిధంగా ఏపిఎం బి రామకృష్ణ వారు మాట్లాడుతూ సాధ్యమైనంత ఎక్కువమందికి అవగాహన కల్పించడానికి గ్రామస్థాయిలో కూడా సమావేశాలు ఏర్పాటు చేయాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ ఈపీడీసీఎల్ సిబ్బంది, సీసీ లు,అన్నవరప్పాడు మరియు ఖండవల్లి క్లస్టర్ వివో ఏలు మరియు కొంత మంది పీఎం సూర్య ఘర్ సభ్యులు గుర్తించిన సభ్యులు హాజరైనారు.

# మెగా డీఎస్సీతో ఆదివాసీ నిరుద్యోగులకు న్యాయం జరగదు

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన మెగా డీఎస్సీ వలన ఆంధ్ర రాష్ట్రంలోని ఏ ఆదివాసీ గిరిజన నిరుద్యోగికి లబ్ధి చేకూరే విధంగా లేదని ఆదివాసీ గిరిజన ఉద్యోగుల సంక్షేమ సాంస్కృతిక సంఘం జిల్లా అధ్యక్షులు కె.ఆదిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అగ్గిదొర గురువారం పేర్కొన్నారు. ఈనెల 20వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన కానుకగా వారి తనయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మెగా డిఎస్సీని చాలా ప్రతిష్టాత్మకంగా ప్రకటించినట్టు తెలిపారు. కానీ ఈ డీఎస్సీ వలన ఆంధ్ర రాష్ట్రంలోని ఆదివాసీ గిరిజన నిరుద్యోగులకు లబ్ధి చేకూరే విధంగా లేదన్నారు. వివరాలు పరిశీలిస్తే ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కేంద్రంగా చేసుకొని డీఎస్సీ పోస్టులను ప్రకటించారని తెలిపారు. దీని మూలంగా అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ పరిధిలోని ఆదివాసీ నిరుద్యోగుల కొరకు కేవలం ఏడు ఉపాధ్యాయ ఉద్యోగాలు మాత్రమే వస్తాయని అధికారికంగా ప్రకటించడం చాలా బాధాకరమని, ఆదివాసులకు ఈవిషయం తీవ్ర అవేదన కలిగిస్తుందని చెపుతున్నారు. గతంలో 100 శాతం షెడ్యూల్ ప్రాంతంలో ఎస్టీ అభ్యర్థులకు ఉద్యోగాలు ఇవ్వకూడదని, కానీ 50శాతం షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసులకు ఉద్యోగాలు ఇవ్వాలని సుప్రీం కోర్ట్ జీవో నెంబర్ 3 రద్దు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. కానీ ఇప్పుడున్న ప్రభుత్వం దీనిని పరిగణనలోకి తీసుకోవడం జరగలేదన్నారు. కాబట్టి ఆదివాసీ గిరిజన ఉద్యోగుల సంక్షేమ, సాంస్కృతిక సంఘం తరపున విజ్ఞప్తి చేశారు. సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ప్రకారం షెడ్యూల్డ్ ప్రాంతంలో 50 శాతం ఉద్యోగాలు రిజర్వేషన్ ప్రకారం డీఎస్సీలో ఆదివాసీ గిరిజన నిరుద్యోగులకు కేటాయించాలని కోరారు. అదేవిధంగా జిల్లా యూనిట్ గా కాకుండా ఐటీడీఏ కేంద్రంగా తీసుకొని ఐటీడీఏ లు పరిధిలోని గిరిజన నిరుద్యోగ యువత కొరకు స్పెషల్ డిఎస్సీ ని ప్రకటించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

ఈ విషయమై 11 మండలాలకు చెందిన ఆదివాసీ నిరుద్యోగ యువత, ఆదివాసీ గిరిజన ఉద్యోగుల సంక్షేమ, సాంస్కృతిక సంఘం, ప్రజా సంఘాలు, ఆదివాసీ సంఘాలు కలసి ఈనెల 28వ తేదీన భారీ ఎత్తున రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం చేపడతామని పేర్కొన్నారు. ఏజెన్సీ ప్రాంతంలోని 11 మండలాల పరిధిలోని ప్రజా సంఘాలు, ఆదివాసీ యువత, ఉద్యోగ సంఘాలు, విద్యార్థి సంఘాలు పెద్ద ఎత్తున ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. దీని కార్యచరణ కోసం గురువారం సమావేశం నిర్వహించామని తెలిపారు. గిరిజన ప్రాంతంలో అన్ని ఆదివాసీ తెగులు, సంఘాల నాయకులు, నిరుద్యోగులు, విద్యార్థులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## ఉగ్రవాద చర్యలో హతమారినవారికి సంతాపం తెలిపిన ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల



**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక సాంబమూర్తినగర్‌లో గల ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో జమ్ముకశ్మీర్‌లో జరిగిన మారణహోమానికి కొవ్వొత్తులతో నిరసన తెలిపి నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె. కరుణ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పి.జీ కళాశాలల అకడమిక్ డైరక్టర్ డా॥ బి.యి.వి.ఎల్. నాయుడు మాట్లాడుతూ అనంతనాగ్ జిల్లా పహల్ గామ్‌లో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేయగా 30 మందికి పైగా మరణించడం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ మాట్లాడుతూ నిరంతరం ఆగని ఉగ్రవాద చర్యలకు చిన్నపిల్లలు, యువతీ యువకులు, ముసలివాళ్ళు గురికావటం దిగ్భ్రాంతికరం. సైనిక వస్త్రధారణలో వచ్చి దొంగదెబ్బ తీసిన ఉగ్రవాదులు మేకతోలు కప్పిన పులివలె విచక్షణాహీనంగా దాడికి పాల్పడటం అరాచకం అని అన్నారు.ఈ సంఘటనకు వ్యతిరేకంగా ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డా॥నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డా॥ నల్లమిల్లి సుగుణారెడ్డి కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.యి.వి.యల్. నాయుడు, ప్రిన్సిపాల్ కె.కరుణ, వైస్ ప్రిన్సిపాల్ జి.నాగ శ్రీకాంత్, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్స్ యమ్.శ్రీనివాస్, పి.సురేఖ దేవి, ఫిజికల్ డైరెక్టర్ యన్.సత్యవతి, లైబ్రేరియన్ కె.సూర్యనారాయణ, మరియు విద్యార్థినులు నిరసన తెలిపారు.

## కాకినాడకు డాక్టర్ పాల్ దినకరన్ రాక

**- మే9వ తేదీ నుండి 11 వరకు శాంతి ప్రార్థనా పండుగలు**

**- పోస్టర్ ఆవిష్కరణ చేసిన క్రైస్తవ నాయకులు**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** లూక్ మెమోరియల్ పీస్ టెంపుల్ ఆధ్వర్యంలో మే 9,10,11 తేదీలలో కాకినాడ మెక్లారిన్ హైస్కూల్ గ్రౌండ్‌లో "శాంతి ప్రార్థనా పండుగలు" జరుగుతున్నాయని బిషప్ యెల్చూరి విద్యాసాగర్ అందరినీ ఆహ్వానించారు. గురువారం కాకినాడ న్యూ లైఫ్ క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్లో రెవ. డాక్టర్ యెల్చూరి పాపారావు అధ్యక్షతన "శాంతి ప్రార్థనా పండుగలు "పోస్టర్ ఆవిష్కరణ సభ జరిగింది. ఈ సందర్భంగా స్టేట్ పాస్టర్స్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ బిషప్ ప్రతాప్ సిన్హా,మిషన్ టు ది నేషన్ డైరెక్టర్ బిషప్ ఏల్చూరి పాపారావు, సిటిసి డైరెక్టర్ బిసప్ విలియమ్స్, సివైఎఫ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ రెవ.మూర్తి రాజు పాత్రికేయులతో మాట్లాడుతూ మెక్లారిన్ గ్రౌండ్స్ లో మూడు రోజులు నిర్వహించనున్న శాంతి ప్రార్థన మహోత్సవాలకు ముఖ్య అతిథిగా కారుణ్య డీమ్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ పాల్ దినకరన్ తో పాటు వారి కుటుంబ సభ్యులు హాజరవుతారన్నారు. ఎంతో మంది ఆయన ప్రసంగాలతో దేవుని రక్షణ పొందారని, లక్షలమంది జీవితాల్లో వెలుగులు నింపే విధంగా ఆయన ప్రసంగాలు ఉంటాయన్నారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాల నుంచి పాస్టర్లు, యూత్ సభ్యులు అధిక సంఖ్యలో తరలి వచ్చి దైవాశీర్వాదాలు పొందాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ గౌరవ అధ్యక్షులు బిషప్ జోసెఫ్ బెన్నీ ,రాజమండ్రి పాస్టర్స్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ రెవ.టాటా విక్టర్, ఏఐసిసి జనరల్ సెక్రెటరీ రెవ.స్టీఫెన్ ఆనంద్, బిషప్ విలియమ్స్, సీనియర్ పాస్టర్ రెవ.జాన్ బెంజ్, జిల్లా పాస్టర్ ఫెలోషిప్ జనరల్ సెక్రెటరీ రెవ. శీరం ఐజాక్, నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షులు మోసా అబ్రహాం, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ జంగా గగారిన్, మిస్పా విజయ్ కుమార్, రెవ.మోజెస్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు పిఠాపురంలో పవన్ కళ్యాణ్ పర్యటన

**- పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు**

**- మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ**

**- రచ్చబండ కార్యక్రమంలో పాల్గొననున్న పవన్ కళ్యాణ్**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** స్థానిక శాసన సభ్యులు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేడ పిఠాపురం నియోజకవర్గంలో పర్యటించనున్నారు. శుక్రవారం ఉదయం 8:20కి మంగళగిరి క్యాంపు కార్యాలయం నుంచి హెలికాప్టర్ లో బయలుదేరి 9.20కి స్థానిక ఆర్ ఆర్ బి హెచ్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడాస్థలంలో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్ వద్దకు చేరుకుంటారు. 9.30 గంటలకు ఆర్ ఆర్ బి హెచ్ ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన రచ్చబండ కార్యక్రమంలో పాల్గొని ప్రజలతో మాట్లాడతారు. అనంతరం యు.కొత్తపల్లి మండలం ఉప్పాడ చేరుకుని టీటీడీ కల్యాణ మండపాలకు శంకుస్థాపనలు చేస్తారు. అక్కడనుండే గొల్లప్రోలు, చేబ్రోలు గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తారు. తిరిగి 11.15కు ఉప్పాడ నుంచి బయలుదేరి పిఠాపురంలోని అంబేద్కర్ మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్ కి 12:00 గంలకు చేరుకొని ఉచిత టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని ప్రారం బించి, రైతులకు సబ్సిడీపై టార్పాలిన్‌లు వ్యవసాయ ఉపకరణాలు పంపిణీ చేస్తారు. 12.35కి స్థానిక సామాజిక పభుత్వ ఆసుపత్రికి చేరుకుని 100 పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి శంకుస్థాపన, ఇతర అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 1.30 గంటలకి ఆర్ఆర్బి హెచ్ఆర్ క్రీడామైదానంలో గల హెలీప్యాడ్ వద్దకు చేరుకుని 2.20కి మంగళగిరి క్యాంపు కార్యాలయానికి తిరుగుపయాణమవుతారు.

## కాట్రావులపల్లి ఫిషర్ మాన్ సొసైటీ చైర్మన్‌గా కాకరపల్లి కామేశ్వరరావుకి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** కాట్రావులపల్లి ఫిషర్ మాన్ సొసైటీ ఎన్నికలు బుధవారం అర్ధరాత్రి వరకు జరిగాయి. ఈ ఎన్నికల్లో చైర్మన్ గా కాకరపల్లి కామేశ్వరరావు విజయం సాధించిన అనంతరం గురువారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. కామేశ్వరరావు అభినందించిన ఎమ్మెల్యే నెహ్రూ, జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కామేశ్వరరావు ప్యానెల్ లోని 9 మంది డైరెక్టర్లు విజయం సాధించారు. వైస్ చైర్మన్ గా పల్లపాటి కామరాజు, సెక్రెటరీగా కానేటి కృష్ణ లను ఎన్నుకున్నారు. విజయం సాధించిన డైరెక్టర్ల పేర్లు కాకరపల్లి కామేశ్వరరావు, కాటే గంగారావు, కానేటి కృష్ణ, చీకట్ల వీరభద్రరావు, పల్లపాటి కామరాజు, పులప కూర చంద్రరావు, మాదబోయిన మురళీకృష్ణ, రొయ్య రాంబాబు, వల్లూరి సూరిబాబు విజయం సాధించారు. వీరందరినీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.



చైర్మన్‌గా విజయం సాధించిన కాకరపల్లి కామేశ్వరరావు ను పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పార్టీ కార్యాలయంలోని నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు స్వీట్లు పంపిణీ చేశారు.

# వెంకన్న ఆలయంలో ఘనంగా అష్టోత్తర పూజలు





**- స్వామివారి సన్నిధిలో బండారు సంజీవ్**

**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల గా కోరేని కోర్కెలు తీర్చే దైవంగా విరాజిల్లుతున్న వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో గురువారం ఏడు వారాల నోము నోచుకున్న భక్తులు అష్టోత్తర పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకుని అన్నప్రసాదాలు స్వీకరించారు. స్వామివారి ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తనయుడు బండారు సంజీవ్ దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయంలో జరుగుతున్న క్యూలైన్ల ఏర్పాట్లు, అభివృద్ధి పనులను డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు పరిశీలించారు.

# మతోన్మాదుల పిరికిపందల చర్యలను ఖండిస్తున్నాం

**- బండారు శ్రీనివాస్**



**రావులపాలెం,మేజర్‌న్యూస్ :** మతోన్మాదుల పిరికిపందలచర్యలను ఖండిస్తున్నామని జనసేన కొత్తపేట నియోజకవర్గ ఇంఛార్జ్ బండారు శ్రీనివాస్ తెలిపారు. మారువేషాల్లో పదిమంది వచ్చి అమాయకుల ప్రాణాలు బలితీసుకున్నంత మాత్రాన జాతి సమైక్యతను దెబ్బ తీయలేరన్నారు. జమ్ముకాశ్మీర్‌లో పర్యాటకులు మీద జరిగిన ఉగ్రవాద దాడిని ఖండిస్తూ మృతులకు సంతాపం తెలియజేస్తూ ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారి మూడు రోజల సంతాప దినాలు పిలుపుతో కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ తరుపున నేడు రెండోవ రోజు రావులపాలెం సెంటర్‌లో నిరసన తెలుపుతూ మౌనదీక్ష చేపట్టారు. భాదితుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ దేశం మొత్తం ఈ రోజున ఐక్యతను స్ఫూర్తిని ముందుకు తీసుకు వెళ్లాల్సిన బాధ్యతను గుర్తు చేసుకుంటూ ఈకార్యక్రమం చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బొక్కా ఆదినారాయణ, రావులపాలెం మండల అధ్యక్షులు తోట స్వామి, చేకూరి కృష్ణంరాజు, సూరపురెడ్డి సత్యనారాయణ, కంఠంశెట్టి సత్య ప్రసాద్, బండారు బాబీ, అంబటి కిషోర్,ఓదూరి శివ, గారపాటి శ్రీనివాస్ చౌదరి, సలాది జయప్రకాశ్, కొత్తపల్లి నగేష్, తమ్మన భాస్కర్‌రావు,పడాల అమ్మిరాజు,అంబటి మణికంఠ, గీదా వెంకటేష్, వెత్సా సత్యనారాయణ, గంధం సూరిబాబు, గుర్రాల సతీష్, వంశీబెన్, గంద్రోతు దుర్గాదేవి, నామాల ఏసు, ఏపుగంటి సుబ్బారావు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పవన్ పర్యటన ఎఫెక్ట్... చెట్టు కిందకు చేరిన అన్నదానం

**- పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో ఘటన**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పిఠాపురంలో పవన్ కళ్యాణ్ పర్యటన ఎఫెక్ట్ పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించే అన్నదానం పై పడింది. పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా మార్చేందుకు జరగనున్న శంకుస్థా పనకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పిఠాపురం శాసనసభ్యులు పవన్ కళ్యాణ్ రానున్న నేపథ్యంలో... అధికారులు ఏర్పాట్లు చేశారు. కాగా కొద్దిరోజుల క్రితం ఆసుపత్రి ప్రాంగణంలో గల భవనంలో... ఒక ప్రైవేటు స్వచ్ఛంద సంస్థ ఆధ్వ ర్యంలో... ఆసుపత్రికి వచ్చే రోగులకు మరియు వారి బంధువులకు అన్నదానం కార్యక్రమం జరుగుతూ ఉంటుంది. పవన్ కళ్యాణ్ పర్యటన నేపథ్యంలో... ఆ భవనం చుట్టూ భారీకేడ్లు కట్టేయడంతో అక్కడ భోజనాలు చేసే రోగులు మరియు రోగుల బంధువులు చెట్టు కిందకు చేరి అపరిశుభ్ర వాతావరణంలో భోజనాలు చేయాల్సి వచ్చింది. వారికి భోజనాలు చేసేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి ఉంటే బాగుండేదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## పశువులకు రేడియం స్టిక్కర్లు రైతులు ఏర్పాటు చేయాలి



**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్ :** హైవే రహదారులు పక్కన ఉన్నరైతులు తమ పశువులకు రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేయాలని పశు వైద్య అధికారి తరుణ్ కుమార్ తెలిపారు. మండలం లోని తంటికొండ గ్రామపంచాయతీ వట్టిగడ్డ సచివాలయంవద్ద రైతులతో సమావేశం నిర్వహించారు. వట్టిగడ్డ, తంటికొండ, దూసర పాము రైతులు తమ పశువులను రాత్రులు సమయంలో హైవే పై వదిలి వేయడం వల్ల ఇటీవల కాలంలో అనేక ప్రమాదాలు జరగాయని ఇకపై పశువులకు రేడియం స్టిక్కర్లు వేయాలని పశువైద్య సిబ్బంది రైతులను కోరారు. పంచాయతీ సెక్రెటరీ బాలు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సహాయకులు కిషోర్, ఆశ వర్కర్లు అంగన్వాడి టీచర్లు మరియు రైతులు సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

## చింతూరు శబరి ప్రెస్ క్లబ్‌లో పెహెల్గాం అమరులకు నివాళి



**చింతూరు మేజర్ న్యూస్ :** చింతూరు శబరి ప్రెస్ క్లబ్‌లో గురువారం పాత్రికేయులు జమ్మూకాశ్మీర్, పెహెల్గాం అమరులకు కొవ్వొత్తులు వెలిగించి, నివాళులు అర్పించారు. ఉగ్రముకల దాడిలో ప్రాణాలు కోల్పోయిన అమరులకు పేరుపేరున నివాళి అర్పించి, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్ధించారు. పెహల్గం అమరులకు జోహార్, జోహార్,జోహార్, పెహెల్గాం ఉగ్రదాడిని ఖండించండి, ఖండించండి. పెహెల్గాం ఉగ్రమూకలను శిక్షించాలి శిక్షించాలి, భారత్ హమార, హమార దుష్మన్ సే హమ్ లడేగా లడేగా అంటు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎస్.కె.మస్తాన్ జాని మాట్లాడారు. పర్యాటకులపై ఉగ్రముకల దాడి పిరికిపంద చర్యని అన్నారు. పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి, ఒక కులం, మతం పై జరిగిన దాడి కాదని, అది యావత్ భారతదేశంపై జరిగిన దాడిగా పరిగణించాలన్నారు. ప్రతీ భారతీయుడు ఈ దాడిని తీవ్రంగా ఖండించాలని ఆయన కోరారు. దేశ సమైక్యతను దెబ్బతీయడానికి పాకిస్తాన్ ఎన్ని కుట్రలు పన్నినా, దేశ పౌరులు సమైక్యతతోనే బుద్ధి చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యాదర్శి ప్రేమ్, ఉపాధ్యక్షులు సత్య నాగేంద్ర ప్రసాద్, సీనియర్ పాత్రికేయులు, సీనియర్ పాత్రికేయులు నరేష్, ఎస్.కె.ఇబ్రహీం, కుమార్, రవి, ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజమహేంద్రవరం కేంద్రంగా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్టీఐహెచ్)

**– ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు ద్వారా పారిశ్రామిక వేత్తలు గుర్తింపు**

**– ఆవిష్కరణలు ఆలోచనలు ఫలవంతం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలి**

**– కలెక్టరేట్‌లో తొలి ఆర్టీఐహెచ్ సభ్యులతో సమావేశం**

**– కలెక్టర్ ప్రశాంతి**




**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** ప్రతి ఒక్క ఇంటి నుంచి ఒక పారిశ్రామిక వేత్త రూపుదిద్దుకోవాలనేది రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచన,అందుకు అనుగుణంగా తూర్పు గోదావరి జిల్లాలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఫలవంతం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. గురువారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో "రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ అండ్ స్పోక్స్ విధానం కార్యాచరణ లోనికి తీసుకొని రావడం కోసం జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, గ్రీన్ కోర్, ఓఎన్‌జీసీ, గెయిల్,ఇతర ఇన్నోవేటివ్ ఏజెన్సీస్, ఎన్ఐటిఎ, జేఎన్టియూ ఎక్స్పర్ట్ టీమ్స్,పారిశ్రామిక ప్రోత్సాహక కమిటి,ఇతర సమన్వయ శాఖల జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఫలవంతం అయ్యే విధంగా చర్యలు తీసుకోవడం " కార్యాచరణ లక్ష్యంగా" గుర్తించిన వ్యక్తులకు పరిజ్ఞానాన్ని అందించే క్రమంలో, ఆలోచనల నుండి నూతన ఆవిష్కరణలు చేపట్టల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఆంధ్రప్రదేశ్‌లోఆవిష్కరణమరియు వ్యవస్థాపకతలో మార్గదర్శకులను అనుసరించి, పారిశ్రామిక ప్రగతి, తద్వారాఒక శక్తివంతమైన స్టార్ట్-అప్ పర్యావరణ వ్యవస్థను నిర్మించడానికి అడుగులు వేయడం జరుగుతోందన్నారు. రాష్ట్రంలో విశాఖపట్నం, రాజమండ్రి, ఎన్టీఆర్, తిరుపతి, అనంతపురం జిల్లాలలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఆర్ ఎమ్ సి కమిషనర్ ఆధ్వర్యంలో రెండు ఎకరాల స్థలం గుర్తించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆర్టీఐహెచ్ కమిటీ లో "గ్రీన్ కో " నేతృత్వంలో వ్యవస్థీకరణ ప్రక్రియ పని చెయ్యడంజరుగుతుందని కలెక్టర్ వెల్లడించారు. యువతను, ఆసక్తి ఉన్న రంగాల్లోని వ్యక్తులకు సరైన దిశా నిర్దేశం చేయడం, వారికి తగిన నాలెడ్జి అందించాలని కోరారు. బోర్డ్ కమిటీ గవర్నింగ్ వ్యవస్థకు గ్రీన్ కో ముఖ్య కార్యనిర్వహణ అధికారి/ ప్రమోటర్‌గా వ్యవహరిస్తారని , సహ ఎగ్జిక్యూటివ్ విధానంలో సహ ప్రమోటర్ గా ఓఎన్‌జీసీ, గెయిల్, అవంతి తదితరులు, ఎక్స్పర్ట్ టీమ్ సభ్యులుగా ఎన్ఐటి (జెఎన్‌టియూ),జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ, వ్యవహ రిస్తారని తెలిపారు. జాతీయ మరియు ప్రపంచ ఉత్తమ పద్ధతు లను ఉపయోగిస్తూ స్థానికంగా ఉన్న అవకాశాలు. దాని ప్రగతిశీల దృక్పథం తో, వ్యవస్థాపకత మరియు ఆవిష్కరణలను ప్రోత్సహించడం ఈ కార్యక్ర మం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. అందుకు సంబంధించి జిల్లాలో ఎన్నో అవకాశాలు ఉన్నాయని తెలిపారు. వైద్యం, ఎడ్యుకేషన్, పెట్టుబ డులు ఇతర అవసరాల కోసం డబ్బులు వెచ్చించడం లో చూపే శ్రద్ధ పారిశ్రామిక ప్రగతి విధానంలో అనుసరించడం పై ప్రజల్లో చైతన్యం లేదని కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. ఆదిశలో ఔత్సాహిక పారిశ్రామిక రంగంలో అభివృద్ధి చెందేందుకు దిశా నిర్దేశనం, సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేం దుకు మార్గదర్శకత్వం వ్యవస్థ ఉండాలని స్పష్టం చేశారు. సాంకేతిక పురోగతి, మార్కెట్ మార్పులు మరియు స్టార్ట్-అప్‌ల అభివృద్ధి చెందు తున్న అవసరాల నుండి ఉత్పన్నమయ్యే అవకాశాలను ఉపయో గించు కోవడానికి, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఐదు ప్రాంతీయ స్పోక్స్‌లను స్థాపించే క్రమంలో రాజమహేంద్రవరంలో హబ్ ఏర్పాటు చేసే క్రమంలో తొలి సమావేశం ఏర్పాటు చేశామన్నారు. పరస్పర ఆలోచనలు పంచుకోవడం, సూచనలు సలహాలు స్వీకరించడం జరుగుతోందన్నారు.

ఇన్నోవేషన్ అండ్ స్టార్టప్ పాలసీ (4.0) 2024-2029 ప్రారంభించడం జరిగిందన్నారు. రతన్ టాటా హబ్ మరియు పాలసీలో ఊహించిన స్పోక్స్ కోసం రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు కోసం కార్యాచరణ మార్గదర్శకాలను జిల్లాలో సమర్థవంతంగా అమలు చెయ్యడం పై సమిష్టి కృషి చేయాలని కలెక్టర్ తెలియజేశారు. ఇందుకు జిల్లా పరిపాలన యంత్రాంగం ద్వారా పూర్తి సహాయ సహకారాలు అందచేస్తామన్నారు. "ప్రతికుటుంబంలో ఒక పారిశ్రామికవేత్త" లక్ష్యాన్ని సాధించడానికి దీర్ఘకాల దృష్టితో రూపొందించబడ్డాయని , అత్యాధునిక సమాచార సాంకేతికతలు మరియు ప్రారంభ మరియు ఆవిష్కరణ సంస్కృతిని సక్రమంగా ప్రభావితం చేస్తాయన్న ఆశాభావాన్ని కలక్టర్ వ్యక్తం చేశారు. జిల్లా పరిధిలో ఫుడ్, ఆక్వా , అగ్రికల్చర్, అగ్రి వ్యర్థాలు, పామ్ ఆయిల్, కోకో,పిప్పర్,పూలు , మొక్కల ఆధారిత యూనిట్స్, సేవా రంగం, జీడిపప్పు పరిశ్రమ,తదితర ఎన్నో అవకాశాలు ఉన్నాయని తెలిపారు. వాటిని సఫలీకృతం అయ్యే విధంగా నూతన పారిశ్రామిక ఆవిష్కరణలు చేపట్టల్సి ఉందన్నారు. ఒకరి ఆలోచనలు ఒకరికొకరు పంచుకోవడం జరగాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, జేఎన్టీయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఏ గోపాలకృష్ణ, ఎన్ఐటి డైరెక్టర్ ప్రొఫెసర్ జి రవి కిరణ్ శాస్త్రి, గ్రీన్ కో సీఈవో పి రాంబాబు, ఐటిఈఅండ్‌సి - ఓఎస్‌డిఆర్ . దీప్తి , గెయిల్ అధికారి డి.ప్రభాకర్, ఓఎన్‌జీసీ అధికారి ప్రతినిధి జి .శ్రీనివాస్ , జిల్లా పరిశ్రమల అధికారి శ్రీవనిధర్ రామన్ , డిఆర్డిఏ, మూర్తి ఆర్‌ఎంసి వి కొండల రావు, , మెప్మా శ్రీదేవి , పరిశ్రమల తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**– జిల్లా కలెక్టర్ షన్మోహన్**





**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పవన్ కళ్యాణ్ పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పిఠాపురం నియోజకవర్గం పర్యటన సజావుగా సక్రమంగా సాగేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం శాసనసభ్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ పిఠాపురం నియోజకవర్గం పర్యటనకు సంబంధించి చేపట్టిన ఏర్పాట్లపై గురువారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా ఇతర అధికారులతో కలిసి పిఠాపురంలోని పవన్ కళ్యాణ్ పర్యటించే ఆయా ప్రాంతాల్లో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాట్లు పట్ల జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ నేడు అనగా శుక్రవారం రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పిఠాపురం నియోజకవర్గం పర్యటన సందర్భంగా అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. పిఠాపురంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలతో పాటు రచ్చబండ కార్యక్రమం, మహిళ లబ్ధిదారులకు కుట్టు మిషన్లు, రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలు పంపిణీ వంటి కార్యక్రమాలలో డిప్యూటీ సీఎం పాల్గొంటారని జిల్లా కలెక్టర్ వెల్లడించారు. ఈ పర్యటనకు సంబంధించి ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. రచ్చబండ కార్యక్రమంలో పాల్గొంటున్న ప్రజలు ఇటువంటి ఇబ్బందులుపడకుండా చూడాలన్నారు. సాధారణ ప్రజలకు ఆటంకం లేకుండా ట్రాఫిక్ నియంత్రణ పోలీస్ బందోబస్తు నిర్వహించాలన్నారు. ఎండ తీవ్రత చాలా ఎక్కువగా ఉంటున్నందున తగినంత తాగునీరు, బట్టర్ మిల్క్, ఫ్యానులు, స్నాక్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, పాడా పీడీ ఏ.చైత్రవర్షిణి, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదుల చర్యలకు నిరసన తెలిపిన ఆదిత్య పీజీ కళాశాల విద్యార్థులు

**– ఉగ్రవాద దాడుల్లో మృతి చెందిన వారికి అశ్రునివాళి**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో పహల్గామ్ ఉగ్రవాద దాడిలో మృతి చెందిన అమరులకు అశ్రు నివాళులు అర్పించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన దాడుల్లో సామాన్య పౌరులను ఉగ్రవాదుల బృందం పొట్టన పెట్టుకుంది. ఉగ్రవాదముష్కరుల దాడిలో వీరమరణం పొందిన వారి ఆత్మకు శాంతి కలగాలని ఆదిత్య పీజీ కళాశాలలో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆదిత్య స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్ ప్రిన్సిపాల్ మహమ్మద్ షాహిద్దీన్ మాట్లాడుతూ మానవత్వాన్ని మరిచి జరిగిన ఇలాంటి దాడులు చాలా బాధను కలిగించాయని అన్నారు. ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకూడదని అన్నారు. వారి ఆత్మకు శాంతి కలగాలని అన్నారు. పర్యాటకులపై ఉగ్రవాదులు చేసిన దాడి చాలా హేయమైన చర్య అని, పర్యాటకులను దారుణంగా హతమార్చిన సంఘటన సభ్య సమాజానికి సిగ్గు చేటని అన్నారు. ఇది ఒక రాక్షస చర్య అని , మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. క్యాండిల్స్ వెలిగించి నివాళులర్పించారు. ఉగ్రవాదదాడిలో మరణించిన వారికి ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి ఈ సందర్భంగా అశ్రు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జట్ల గణేష్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం టి తేజేశ్వరరావు, ఎంబీఏ శాఖాధిపతులు గంగాధర్, కృష్ణ బాబు అధ్యాపకులు మరియు ఎంబీఏ విద్యార్థులు పాల్గొన్నారు.

# సంక్షేమ బోర్డు పథకాలు పునరుద్ధరించాలి



**– కూటమి ప్రభుత్వ ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలి**

**– భవన నిర్మాణ కార్మికుల సంఘం డిమాండ్**

**పిఠాపురం, మేజర్ న్యూస్ :** భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పథకాలను పునరుద్ధరించి, పెండింగ్ లో ఉన్న క్లైముల పరిహారాలను కార్మికులకు తక్షణం చెల్లించాలని కోరుతూ ఏపీ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంఘం సిఐటి అనుబంధం ఆధ్వర్యంలో పిఠాపురం తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దువ్వ శేషబాబ్జి, చెక్కల రాజ్ కుమార్, భవననిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నిట్ల శ్రీను, రొంగల ఈశ్వరరావులు మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ బోర్డు పథకాలను అమలు చేయడానికి ఇంకెన్ని సంవత్సరాలు సమయం కావాలని ప్రశ్నించారు. ఇసుక ధర అందుబాటులోకి వచ్చినా... కార్మికులకు ఉపాధి లేదని, కార్మికులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల సహనాన్ని పరీక్షించోద్దని హెచ్చరించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎన్నికల ర్యాలీల సందర్భంగా రెండు కోట్ల ఆర్థిక సహకారాన్ని కార్మికులకు అందిస్తానని వాగ్దానం చేసారని గుర్తుచేశారు. మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లు తీసుకొచ్చి కార్మికుల మెడకు ఉరితాడు బిగించేందుకు సిద్ధపడుతుందని, అందుకు విరుగుడుగా మే 20వ తేదీన దేశవ్యాప్త సమ్మెలో ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఆఫీస్ బేరర్స్ కుంచె చిన్న, డేగల సత్యన్నారాయణ, గౌరవ అధ్యక్షులు కరణం విశ్వనాథం, గడిగట్ల సత్తిబాబు, ఆకుల సత్యన్నారాయణ, సురేష్, సిహెచ్.సాంబశివ, బి ఎన్ శ్రీను, వి.రామన్నరాజు, అప్పన్నబాబు, నుతాటి కృష్ణ, పి గోవిందాచారి. సిఐటియు నాయకులు కాళ్ల నాగేశ్వరరావు, ద్వారపురెడ్డి క్రాంతి, నక్కెళ్ళ శ్రీను, కామేశ్వరి, నందేశ్వరరావు, తాడిపర్తి రవి, జి.వీర బాబు, ఎమ్. సూరిబాబు, పి.వీరబాబు, మోహన చారి తదితరులు పాల్గొన్నారు.